దిన పత్రిక
తొలి సమయం
వాస్తవమే గమ్యం! గమనం!!

బుధవారం , 17 - 3 -2026

# తొర్రూరులో నిత్యం జనం రోడ్లను పట్టించుకోని వైనం

## - వాహనదారులకు తప్పని తిప్పలు రోడ్డుపై కాలు జారిందా కష్టమే




**తొలి సమయం తొర్రూరు మార్చి 16**
తొర్రూరు మున్సిపాలిటీ బస్టాండ్ సమీపంలో నిత్యం రద్దీగా ఉంటున్న రోడ్డుకు నామమాత్రంగా మట్టి కంకర రాళ్లు వేసి వదిలిన వైనం గత ఆరు నెలలుగా ఆ రోడ్డు దాటాలంటే చుక్కలే పాదాచార్యులు గుప్పిట్లో ప్రాణాలు పెట్టుకుని దాటుతున్న వైనం వాహనదారులు స్కిడ్ అయిందా కష్టమే చూసి చూడనట్టు వదిలి వేస్తున్న మున్సిపాలిటీ సైడ్ కాలువ నిర్మించిన అప్పటినుండి తాత్కాలికంగా రాళ్లతో కూడిన మట్టిని పోయడం వల్ల రాళ్లు మొత్తం కత్తుల తయారై ప్రజలు నడకకు ఇబ్బందులు కలిగించే విధంగా ఉన్న ప్రతి స్థలాలను కూడా పట్టించుకోని తొర్రూరులో మునిసిపాలిటీ నిత్యం బస్టాండ్ సెంటర్లో వందల మంది ఇబ్బందులు పడుతున్న గాని చూసి చూడనట్టు వెళుతున్న అధికార యంత్రాంగం ఇప్పటికైనా అధికారులు మేల్కొని నిత్యం జనం ఉన్నచోట రోడ్లను తక్షణమే పునరుద్ధరించాలని ప్రజలు కోరుతున్నారు.

# శుభాకార్యాలలో పాల్గొన్న మల్లి బాబు యాదవ్



**తొలి సమయం, కామేపల్లి; మార్చి, 16**
గత నెల 19వ తారీఖు ప్రారంభమైన శుభ ముహూర్తాలకార్యక్రమాల ఆహ్వానం మేరకు రాజకీయ నాయకులుతమవ్యక్తిగత పనులున్నప్పటికి తప్పనిసరిగా పాల్గొనవలసిన అవసరం వచ్చింది.కామేపల్లి మండలం, పండితాపురం గ్రామానికి చెందిన మంజల రామారావు -సుభద్ర ల కూతురు చి ల సౌ మంజు -చి.జమాల్ ల వివాహం స్థానిక ఫంక్షన్ హాల్ లో జరిగింది.ఆ పెళ్లి వేడుక లో మరియు మామిళ్ళ చిన్న నరసయ్య మనవడు, మామిళ్ల మురళి -శ్రీ కావ్య ల కుమారుడు చి. సిద్దార్థ్ కు పుట్టువెంట్రుకలు తీసిన సందర్భంగా జరిగిన శుభకార్యంలో కామేపల్లి మాజీ జెడ్పిటిసీ డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పాల్గొని అక్షింతలు వేసి, కలకాలం నిండు నూరేళ్లు అన్యోన్య దాంపత్యంతో జీవించాలని మనస్పూర్తిగా నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలోఉప సర్పంచ్ మేకల మల్లిఖా ర్జున్ రావు, జంగా వెంకటరెడ్డి దంపతులు,చల్ల మల్లయ్య దేరంగుల తిరపయ్య దేరంగుల రామారావు శీలం పుల్లయ్య , జక్కంపూడి వెంకటేశ్వర్లు పాడిబండ ప్రసాదు బాదావత్ నాగరాజు, బండి నాగేశ్వరరావు, మంజుల వెంకన్న మంజుల నరసమ్మ, మంజుల భాస్కరరావు, తురక బిక్షం నరసింగుల పుల్లయ్య, రాయల నాగ శంకర్, వెంకన్న, సతీష్,రాయల ఉపేందర్, గొడుగు రమేష్, శ్రీను మరియు తదితరులు పాల్గొన్నారు.

# కాకతీ మాజీ వీసి ప్రొఫెసర్ ఎన్.లింగమూర్తి మృతి విద్యారంగానికి తీరని లోటు

**- నేదునూరి కనకయ్య**
**తెలంగాణ ఎకనామిక్స్ ఫోరం అధ్యక్షుడు**



**తొలి సమయం కరీంనగర్, మార్చ్,15**
ప్రముఖ ఆర్థికవేత్త, కాకతీయ విశ్వవిద్యాలయం మాజీ ఉపకులపతి ప్రొఫెసర్ లింగమూర్తి ఆకస్మిక మరణం ఆర్థిక శాస్త్రానికి, యూనివర్సిటీ విద్యారంగానికి తీరని లోటని తెలంగాణ ఎకనామిక్స్ ఫోరం అధ్యక్షుడు నేదునూరి కనుకయ్య ఒక ప్రకటనలో తెలిపారు.కాకతీయ విశ్వవిద్యాలయ వీసీగా పనిచేసిన లింగమూర్తి అనారోగ్య కారణాలతో శనివారం వరంగల్ లో మృతి చెందారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సంతాప సభలో కనుకయ్య మాట్లాడుతూకాకతీయ విశ్వవిద్యాలయంలో నూతన కోర్సులు ప్రవేశపెట్టి, యూనివర్సిటీ విద్యను గ్రామీణ పేద బడుగు బలహీన వర్గాల వారికి అందుబాటులోకి తేవడానికి ఆయన అమలు చేసిన సంస్కరణలు వెలకట్టలేని వన్నారు.ప్రవేశపెట్టిన విద్యావేత్త ప్రొఫెసర్ లింగమూర్తి మరణం ఉన్నత విద్యారంగానికి తీరని లోటని, వారి ఆశయాల సాధన కొరకు కృషి చేయడమే నిజమైన నివాళి అని నేదునూరి కనకయ్య ఆ ప్రకటనలో పేర్కొన్నారు. దూరవిద్య వ్యాప్తి కోసం కృషిచేసి గ్రామీణులకు సైతం విద్యను అందుబాటులోకి తెచ్చిన ప్రగతి శీల, ప్రజాస్వామ్య పాలనా వేత్తగా లింగమూర్తిని అభివర్ణించారు. సమావేశంలో ఎకనామిక్ ఫోరం సలహాదారులు డాక్టర్ కే మురళి మాట్లాడుతూ ప్రొఫెసర్ లింగమూర్తి మూర్తి లేబర్ ఎకనామిక్స్ లో పట్టున్న గొప్ప ఆర్థిక శాస్త్ర అధ్యాపకులుగా గుర్తింపు తెచ్చుకున్నారని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల శ్రామిక విధానాల రూపకల్పనలో ఆయన క్రియాశీల పాత్ర పోషించారని తెలిపారు.ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ సి హెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ మాజీ విసి లింగమూర్తి యూనివర్సిటీ విద్యా అభివృద్ధికి చేసిన సేవలను కొనియాడుతూ సంతాప తీర్మానం ప్రవేశపెట్టారు. విద్యా రంగానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని, యువ ఆర్థికవేతలకు స్ఫూర్తిగా నిలుస్తాయన్నారు.ఈ సమావేశంలో డాక్టర్ మనోహరచారి, డాక్టర్ టివి స్వామి, పరుశరాంరెడ్డి, వీరాస్వామి,బైరీ సుధాకర్, తిరుమల్ తదితరులు పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు.

# సంస్కృతి, సాంప్రదాయాలను భావితరాలకు అందించి స్ఫూర్తి నింపాలి




**తొలి సమయం, వనపర్తి మార్చ్ 16**
శ్రీ పరాభవ నామ సంవత్సరం ప్రజల జీవితాలలో సుఖ సంతోషాలు ఆయు రారోగ్యాలు అష్టఐశ్వర్యలు తీసుకురావాలి. ఉగాది కవి సమ్మేళనంలో కవులను సన్మానించిన మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఉగాది పండుగ సందర్భంగా సాహితీ కళా వేదిక ఆధ్వర్యములో పరాభవ నామ ఉగాది కవి సమ్మేళనం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని తమ స్ఫూర్తివంతమైన సందేశాన్ని అందించారు. జ్యోతి ప్రజ్వలన చేసిన గౌరవ మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నవతరం కవులు,సాహితీవేత్తలు వినిపించిన కవితలను ఆలకించి వారిని సన్మానించి అభినందించారు.ఈ సందర్భంగా గౌరవ మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ యుగానికి ఆదిగా నాంది పలుకుతున్న ఉగాదికి స్వాగతం.పరాభవ నామ సంవత్సరంలో ప్రజలకు విజయాలు కలగాలి. సాహిత్యములో గాంభీర్యం, పట్టు ఉన్న కవితలు ప్రశంసనీయం.ప్రజలకు సరళమైన భాషలో కవిత్వం చెప్పడం నైపుణ్యంతో కూడుకున్నది.భాష అభివృద్ధి, సంస్కృత, సంప్రదాయాలు భావితరాలకు అందించే బాధ్యత నవ కవులది.ఆచార వ్యవహారాలు,జీవించే శైలి లను పండుగలు తెలియ జేస్తాయి.పండుగలు,జాతరలు ప్రజలలో విజ్ఞాన్ని పెంచుతాయి.వ్యవసాయ పనులు ప్రారంభం అయ్యేందుకు ఉగాది పండుగ శుభసూచకం.పండుగలు ప్రజల జీవన శైలితో ముడిపడి ఉన్నాయి. వ్యవసాయాన్ని తపస్సులా యజ్ఞంలా స్వీకరించి భావితరాలు ఆదరించేలా కవితలు ఉండాలని నా భావన.సంఘజీవి మనిషి ఏకాకిగా ఉండడానికి ఇష్టపడుతున్నారు ఇది ప్రజలలో ఐక్యమత్యానికి, అనుబంధాలకు ప్రమాదం.మేధావులు,కవులు, సాహితీ వేత్తలు ప్రపంచ శాంతి కోరుకునే విధంగా ప్రజలను ప్రభావితం చేస్తూ కవితలు రావాలి.ఈ కార్యక్రమములో వాకిటి.శ్రీధర్, నందిమల్ల అశోక్, గంధం.పరంజ్యోతి,నాగన్న యాదవ్,ప్రేమ్ నాథ్ రెడ్డి ,హేమంత్,చిట్యాల.రాము కుమార్,మంద.రాము, ముద్దుసార్ మరియు సాహితీ కళా వేదిక అధ్యక్షులు పలుస. శంకర్ గౌడ్, నారాయణ రెడ్డి,డాక్టర్.వీరయ్య,ఖాజా మైనుద్దీన్, బైరోజు.చంద్రశేఖర్ ,కవులు, సాహితీవేత్తలు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి డిమాండ్‌కు స్పందించిన జిల్లా కలెక్టర్



**తొలి సమయం, వనపర్తి మార్చ్ 16**
జిల్లా కేంద్రంలో నిర్మాణం పూర్తి చేసుకొని నిరుపయోగంగా ఉన్న నూతన టౌన్ హాల్, నూతన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ కాంప్లెక్స్ ను వెంటనే వినియోగంలోకి తీసుకొచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ వనపర్తి పట్టణంలో నూతనంగా నిర్మించిన టౌన్ హాల్, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ సముదాయాన్ని సంబంధిత అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వాటిని వెంటనే వినియోగంలోకి తెచ్చే దిశగా సంబంధిత అధికా రులకు కీలక సూచనలు చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ నూతనంగా నిర్మించిన టౌన్ హాల్‌లో పెండింగ్ పనులను వేగంగా పూర్తి చేయాలని ఆదేశిం చారు. నిధులు ఉన్నప్పటికీ పనులు ముందుకు సాగకపోవడంపై సంబంధిత పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. టౌన్ హాల్లో పెండింగ్ లో ఉన్న ఫర్నిచర్ సామాగ్రి సమకూర్చడం,సౌండ్ ప్రూఫ్ చేయించడం వంటి పనులను వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. పంచాయతీ రాజ్, పబ్లిక్ హెల్త్ విభాగాలు సమన్వయంతో పనులను వెంటనే పూర్తి చేసి వచ్చే నెల రోజుల లోపు వినియోగంలోకి తెచ్చే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గతంలో టౌన్ హాల్ నిర్మాణం కోసం రూ. 3.75 కోట్లు మంజూరు అయ్యాయని, అందులో పూర్తయిన పనులు మినహా మిగతా నిధులతో పెండింగ్ పనులను వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు.అదేవిధంగా నూతన



ఇంటిగ్రేటెడ్ మార్కెట్ కాంప్లెక్స్ సముదాయాన్ని కూడా ఏప్రిల్ ఒకటో తేదీ లోపు వినియోగంలోకి తెచ్చేదిశగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఆదిశగా వెంటనే దుకాణాలను వ్యాపారులకు కేటాయిం చేందుకు లక్కీ డ్రా ప్రక్రియ ద్వారా ముందుకు వెళ్లాలన్నారు. దుకాణాలను పొందేందుకు ఆసక్తి గల వారు దరఖాస్తు చేసుకునేందుకు ప్రకటనలు ఇచ్చి తెలియ జేయాలన్నారు. అదేవిధంగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ తరలింపు కోసం నూతన ఇంటిగ్రేటెడ్ మార్కెట్లో కావాల్సిన సౌకర్యాలను సమకూర్చుకోవాలని సూచించారు. అభివృద్ధి పనులను వినియోగంలోకి తీసుకురావడానికి సుదీర్ఘ కాలం తర్వాత కదలిన అధికారులకు జిల్లా బి.ఆర్.ఎస్ మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్ కృతజ్ఞతలు తెలిపారు.

# యాదవ సంఘ కమ్యూనిటీ హాల్ నిర్మాణ కోసం స్థలం కేటాయించాలని జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించిన సంఘ ప్రతినిధులు



**తొలి సమయం, ఇల్లందు;మార్చి, 16.**
ఇల్లందు పట్టణంలో యాదవ సంఘానికి కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం స్థలం కేటాయించాలని కోరుతూ సంఘ ప్రతినిధులు జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతి పత్రం సమర్పించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గౌరవ జిల్లా కలెక్టర్‌ను కలిసి యాదవ సంఘానికి కమ్యూనిటీ హాల్ కోసం స్థలం కేటాయించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘ ప్రతినిధులు మాట్లాడుతూ, యాదవ సంఘానికి సంబంధించిన సమావేశాలు, సామాజిక కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రత్యేక కమ్యూనిటీ హాల్ అవసరమని వివ రించారు. దీనిపై కలెక్టర్ సానుకూలంగా స్పందించి పరిశీలిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బయ్యా వరప్రసాద్, పెరుగు కోటేశ్వరరావు, నిమ్మల రాములు, ఉడతా ఐలయ్య, పుట్ట కృష్ణ, ఉప్పుల శ్రీనివాస్, వెంకటేష్, కంచర్ల రాము తదితరులు పాల్గొన్నారు.

# ఉర్దూఘర్, శాదిఖానాలు అభివృద్ధి చేయాలి

## కాంగ్రెస్ మైనార్టీ అధ్యక్షుడు గౌస్ డిమాండ్



**తొలి సమయం, కొత్తగూడెం, మార్చి 16 :**
భద్రాద్రి జిల్లా కేంద్రంలోని ఉర్దూఘర్, శాదిఖానా భవనాలు నిర్లక్ష్యానికి గురై భూత్ బంగ్లలా తయారయ్యాయని కాంగ్రెస్ కొత్తగూడెం పట్టణ మైనార్టీ అధ్యక్షుడు మొహమ్మద్ గౌస్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతు ఎన్నో సంవత్సరాలుగా అనేక మంది ప్రజాప్రతినిధులు మారుతున్నప్పటికీ ఉర్దూ ఘర్, శాదిఖానా అభివృద్ధికి మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోలేదని విమర్శించారు. పట్టణానికి బయట ఉన్న ఫంక్షన్ హాల్స్ లో ప్రజలు వివాహాలు, ఇతర శుభకార్యాలు నిర్వహిస్తున్నప్పటికీ, పట్టణంలో ఉన్న ఉర్దూఘర్,శాదిఖానాల్లో అలాంటి కార్యక్రమాలు జరగడం లేదన్నారు. మైనార్టీ సమాజానికి ఉపయోగపడే ఈ భవనాలు సరైన అభివృద్ధి లేక పాడైపోయాయని ఆయన తెలిపారు. ఉర్దూ ఘర్ వంటి భవనాలు సాధారణంగా సాంస్కృతిక, సామాజిక కార్యక్రమాలు నిర్వహించేందుకు ఏర్పాటు చేయబడతాయని పేర్కొన్నారు. ముస్లింలను కేవలం ఓటు బ్యాంక్‌గా మాత్రమే ఉపయోగించుకుంటున్నారని, కానీ మైనార్టీలకు అవసరమైన మౌలిక సదుపాయాల అభివృద్ధిపై పాలకులు దృష్టి పెట్టడం లేదని ఆయన ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఉర్దూ ఘర్, శాదిఖానాలకు నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలని మొహమ్మద్ గౌస్ డిమాండ్ చేశారు.